తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
మంగళవారం
28 జనవరి 2025
Follow :

# కలెక్టర్ గారూ.. కల్పించుకోండి

- సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో యథేచ్ఛగా అక్రమ కట్టడాలు
- తూతూమంత్రంగా పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం
- అక్కరలేని అనుమతులకు ముడుపులే ముఖ్య కారణాలా?







**సంగారెడ్డి, జనవరి 27, ( జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణం, ఐటీఐ దగ్గర ప్రక్కవీధి, 'గొల్లగూడెం' వెళ్లే దారిలో రోడ్డు ప్రక్కన, రెసిడెన్షియల్ ప్లాట్ నం.2, 1429 గజాలు, సర్వే నం. 197, 197/1, అండ్ 197/2, గణపతినగర్ కాలనీ, స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా అక్రమ కట్టడానికి మున్సిపాలిటీ నుండి పూర్తి ప్రోత్సహం లభిస్తుంది. నవంబర్ నెల 2024 నుండి ఈ రోజు వరకు దశలవారీగా లంచాలు ఇచ్చుకుంటూ, దశలవారీగా అక్రమ కట్టడం కొనసాగుతుందని చుట్టు ప్రక్క వున్న స్థానికులు బహిరంగానే మాట్లాడుకుంటున్నారు. వివరాలు తెలుసుకొనే ప్రయత్నం చేయగా నవంబర్ నెల 2024 నుండి పనులు ప్రారంభించినట్టు, అక్కడ పని చేస్తున్న కార్మికులు తెలిపారు. మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, కమిషనర్ ప్రసాద్ చౌహాన్ దృష్టిలో ఈ అక్రమ కట్టడం విషయం ఉన్నపటికీ వారి సిబ్బందిని పంపించి తూతూ మంత్రంగా పని చేసే తంతు మాత్రమే చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ అక్రమ కట్టడానికి ఈ రోజువరకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదు. కాబట్టి పలు ఆరోపణలు 'లంచలు ఇచ్చుకో, అక్రమంగా కట్టుకో' అనే విషయం నిజమే కావొచ్చని ఆ కాలనీ వాసులు అనుకొంటున్నారు. సంగారెడ్డి మునిసిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కట్టడాలకు ముఖ్య కారణం 'ముడుపులే' అనే బహిరంగ విమర్శలు కూడా ఉన్నాయి. అందుబాటులో వున్నా పూర్తి సమాచారాన్ని పరిశీలిస్తే 'అక్కరలేని అనుమతులు' అన్నట్టుగా సంగారెడ్డి మున్సిపాలిటీ ప్రభుత్వ ఉద్యోగుల వ్యవహారం నిజమే అని భావించవలసి పరిస్థితులు వున్నాయి. ఇల్లాంటి ఎన్నో విషయాలు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో యథేచ్ఛగా కొనసాగుతూనే వున్నాయి. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ పట్టించుకోనట్టయితే? ఈలాంటి చట్ట విరుద్ధ అక్రమ కట్టడాలు అదుపుచేయడం దాదాపుగా అసాధ్యమే, కాబట్టి 'కలెక్టర్ గారు కల్పిచుకోండి' అని బాధితులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రోడ్డు విస్తరణలో పైప్ లైన్ పగిలింది

**పెబ్బేరు జనవరి 27 (జనం సాక్షి) :** వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని 12,.11వ వార్డు మంచినీటి ఎద్దడి ఏర్పడిందని పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బి వెంకటన్న గౌడ్ ఆరోపించారు. గత వారం రోజులుగా రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తున్నారని, పైపులైను పూర్తిస్థాయిలో తొలగించడంతో మూడు రోజుల నుండి నీళ్లు రావడంలేదని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఈనెల 28 నుండి చౌడేశ్వరి జాతర నిర్వహిస్తారని, అ సందర్భంగా బంధువులు పెద్ద మొత్తంలో తమ ఇళ్లకు హాజరవుతారని, నీటికి ఇబ్బంది ఏర్పడడంతో బంధువులను ఎలా పిలుచుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ సమీపంలోనే ఈ పరిస్థితి ఉండటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ఆయా వార్డులలో పైపులైను సరిచేసి మంచినీటి అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- ప్రజావాణికి 65 దరఖాస్తులు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 27 ( జనం సాక్షి )**

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి ఐ సి సి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 65 మంది దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవిన్యూ శాఖ, 25 పౌర సరఫరాల శాఖ, 2 మార్క్ ఫెడ్,1 సర్వే ల్యాండ్ రికార్డ్, 9 పంచాయితీ, పిటి విభాగం, 4 పంచాయతీరాజ్, 2 మున్సిపల్ విభాగం, 9 వెల్ఫేర్ డిపార్ట్మెంట్,8 వ్యవసాయ శాఖ, 2 పోలీస్ శాఖ,1 రవాణా శాఖ, ఇతర రెగ్యులేటరీ శాఖలు, 2 మొత్తం 65 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి ,ఆర్డీవో రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలకు వసతుల కల్పనకు కృషి

## నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 27 (జనం సాక్షి ):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కౌల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వసతుల కల్పనకు జిల్లా మంత్రివర్యుల సహకారంతో తన శాయశక్తులా కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కౌల్చారంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్తగా మంజూరైన 108 అంబులెన్స్ ను సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మా గదిని పరిశీలించారు. సిబ్బంది వేకెన్సీ పై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమస్యలను తన దృష్టికి తెస్తే జిల్లా మంత్రి ద్వారా పరిష్కరింపజేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహను అడిగిన వెంటనే నియోజకవర్గంలోని కౌల్చారం, వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రెండు 108 అంబులెన్స్ లు మంజూరు చేశారు అన్నారు. అందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ , డాక్టర్ హర్ష, ఎం పి హెచ్ ఈ ఓ ఎస్ మదన్ మోహన్ , పి హెచ్ ఎన్ ఏసు మని, ఎం పి హెచ్ మార్తా , స్టాఫ్ నర్సెస్, జోత్స్న, స్రవంతి ఆరోగ్య సిబ్బంది రజిత, ల్యాబ్ టెక్నీషియన్ శాంతి కుమార్, రాజశేఖర్, ఆఫీస్ అటెండర్ పెంటయ్య , మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, ముత్యం గారి సంతోష్ కుమార్, కరెంట్ రాజా గౌడ్, చౌరిగారి చిన్న రాములు, ఎండుగుల కృష్ణ, లింగోల చెన్నయ్య, గ్యాస్ కృష్ణ, లంబాడి వినోద్, జగన్ నాయక్ పాల్గొన్నారు.





## బ్రహ్మోత్సవాల సందర్భంగా అభయుడి దర్శనం

**ఉర్కొండ జనవరి 27 ( జనం సాక్షి ):** మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏలుగొండ మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా అభయుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఆలయంగా ఆంజనేయ స్వామి దేవాలయం గుర్తింపు ఉందని, నిత్యం భక్తులతో ఆలయం జనసంద్రంగా ఉంటుందని స్వామి దర్శనం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఎంపిక



**చిన్న శంకరంపేట, జనవరి 27 (జనంసాక్షి) :** మండలంలోని రుద్రారం గ్రామంలో నిరుద్యోగ యువకులు క్రీడాలపై ఆసక్తి మహాశివరాత్రి సందర్భంగా ఆర్ సి ఎల్ సీజన్ 2 సెలక్షన్ పూర్తి చేశారు మొత్తం 12 జట్లు ఎంపిక అయినట్లు గ్రామ యువకులు అందరూ కలిసి క్రీడ పోటీలు నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి క్రీడాలు నిర్వహిస్తున్నామని రోజా పాషా ఆకుల నవీన్ ఆకుల ప్రవీణ్ రుంజ అబ్దుల్ రెహ్మాన్ వారు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం స్థానిక తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మరియు తాజా మాజీ ఎంపీటీసీ ఉప్పలం శివకుమార్ ఉప సర్పంచ్ ప్రసాద్ మాజీ వార్డు సభ్యులు పులగల పోచయ్య చాకలి నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అమీర్ కొంగర సత్తయ్య ఆకుల సంపత్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## తపస్ చిలప్ చేడ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్ )చిలప్ చేడ్ మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీనివాస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌతపూర్, మహేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమక్కపేట, కోశాధికారిగా శ్రీరామ్ ప్రభాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్కూల్, కార్యదర్శులుగా మల్లేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలిపచేడ్ ,శేఖర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల గౌతపూర్ , తపస్ మండల ఉపాధ్యక్షులుగా యాద గౌడ్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల సొమక్క పేట , రంజిత్ కుమార్ ఎంపీపీఎస్ చిలప్ చేడ్ ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తెలిపారు.

## మందకృష్ణకు పద్మశ్రీ దక్కడం సంతోషదాయకం

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి



**శివ్వంపేట జనవరి 27 జనంసాక్షి :** సామాజిక పరివర్తకులు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 76వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మందకృష్ణ మాదిగ ను పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం చాలా సంతోషదాయకమన్నారు. సోమవారం ఆయన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెట్లపల్లి యాదగిరి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కమిటీ తరపున కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## సి.పి.యస్ రద్దు కోసం వినతి

**తూప్రాన్ జనవరి 27( జనం సాక్షి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సి.పి.యస్) కు ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యునైటెడ్ పెన్షన్ పథకం (యు.పి.ఎస్) పథకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా సిపిఎస్ ను పూర్తిగా రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తూప్రాన్ మండల పి.ఆర్.టి.యు.టి.యస్ నాయకులు స్థానిక మండల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. 01ఏప్రిల్ 25 నుండి కేంద్రప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధపడి, రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం కోరిన సందర్భంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు తమ తీవ్ర నిరసనను తెలియచేస్తూ నేడు పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి యు.పి.యస్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్రప్రభుత్వం



తీసుకురానున్న యు.పి.యస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకించి, మ్యానిఫెస్టోలో పేర్కొన్నవిధంగా సి.పి యస్ ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఉపాధ్యాయులకు వర్తింప చేయాలని కోరారు కార్యక్రమంలో తూప్రాన్ మండల పి.ఆర్.టి.యు.టి.యస్ అధ్యక్షులు రమేష్ గంగాల, ప్రధాన కార్యదర్శి సంగిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే



**శివ్వంపేట జనవరి 27 జనంసాక్షి :** మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారు లక్ష్మాపూర్ చౌరస్తా లో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతరొత్సవాలు ఫిబ్రవరి 13 నుంచి 16 వరకు నిర్వహించినట్లు సమ్మక్క సారలమ్మ గద్దెల పూజారి, నిర్వాహకులు శశికళ నర్సింలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలానికి చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు తను తప్పకుండా హాజరవుతానని, వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని ఆమె చెప్పారు. ఈ జాతర ఉత్సవాలల్లో భాగంగా ఫిబ్రవరి 13న అమ్మ వాళ్ళ గద్దెల శుద్ధికరణ, పుణ్యా వచనం, అంకురార్పణ, 14న పసుపు కుంకుమలతో అమ్మ వార్లకు అర్చన, 15న అమ్మ వాళ్లకు భక్తుల మొక్కుల సమర్పణ, 16న విశేష పూజలు మధ్యాహ్నం అన్నదానం ఆ తదుపరి కార్యక్రమం ముగింపు ఉంటుందని నిర్వాహకులు శశికళ నరసింహులు తెలిపారు. కాబట్టి సమస్త భక్తాదులు జాతర ఉత్సవాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తన్మయత్వం పొందాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు ఉన్నారు.



## పాత పెన్షన్ విధానంను అమలు చేయాలి

**పాపన్నపేట,జనవరి 27(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని ఒకటి ఏప్రిల్ 2025 నుండి అమలు పరచాలనే గెజిట్ ను విడుదల చేసిన దృష్ట్యా దీనిని నిరసిస్తూ..మన రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఏ స్కీం ఇంప్లిమెంట్ చేసుకుంటారో అడిగే అవకాశం ఉన్నందున ఇదివరకే జరిగిన తప్పిదం దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వమైన మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను మాత్రమే అమలు పరచాలని పాపన్నపేట మండల తహసిల్దార్ సతీష్ కుమార్ కు మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా పీఆర్టీయూ పాపన్నపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు,సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి,రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్,జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధిరాములు,మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్,మండల బాధ్యులు మల్లేశం,నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**చిలప్ చేడ్ (జనంసాక్షి) :** వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది మండలంలోని గంగారం గ్రామానికి చెందిన వడ్డే అంజయ్య కుమారుడు వడ్డే రాజు వయసు 27 సం.లు ఇతడికి గాజుల రామారావు గ్రామానికి చెందిన రాణి తో వివాహం జరిగింది ఒక కూతురు ఉన్నారు నా కుమారుడు రాజు కోడలు రాణి కి తరచు గొడవలు జరుగుతుండేవి నా కోడలు రాణి వారి అమ్మ నాన్న ఇంటికి వెళ్లడంతో మా కోడలు రాణి తో గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడి కాపురానికి తీసుకురావడం జరిగింది అయినకుండా తిరిగి గొడవలు జరగడం జరిగింది ఈనెల 20వ తేదీన మా కోడలు రాణి వాళ్ళ అమ్మానాన్న మా ఇంటికి అనగా గంగారం గ్రామానికి రాగా మా కుమారుడు రాజు వారి అత్తమామలతో భార్యతో గొడవపడి సాయంత్రం ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగింది అప్పటినుండి అతని ఆచూకీ లభించలేదు అతని దోస్తులకు మా బంధువులకు సమాచారం ఇవ్వగా వారు మా వద్దకు రాలేదని చెప్పడంతో మా బాబు వడ్డె రాజు ఆచూకీ లభించకపోవడంతో తప్పిపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది వడ్డె రాజు తప్పిపోయినప్పుడు బ్లూ చేక్స్ షర్టు బ్లాక్ పాయింట్ చామన్ ఛాయా రంగు ఇతని ఆచూకీ తెలిసినవారు చిలప్చల్ పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము వడ్డే అంజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## పాఠకుల మదిలో 'జనంసాక్షి' ముద్ర

### సంగారెడ్డిలో 'జనంసాక్షి' 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

### వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 27( జనం సాక్షి ) :** పాఠకుల మదిలో 'జనం సాక్షి' దినపత్రిక చెదరని ముద్ర వేసిందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివ బ్యాంకెట్ హాల్ లో 'జనం సాక్షి' 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సమాజం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే దిశగా 'జనం సాక్షి 'దినపత్రిక కథనాలు అందిస్తుందని అన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు పాఠకులకు అందించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్ , రాష్ట్ర నాయకులు సిహెచ్ బసవరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్లోళ్ల చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్ , యువజన అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పాటిల్, మహిళా అధ్యక్షులు పి. అరుణ, ప్రధాన కార్యదర్శి గౌర్రె గట్టు శారద , గౌరవ అధ్యక్షులు కే.అరుణ, జిల్లా ఉపాధ్యక్షులు చల్మెడ బసవరాజ్ , శివరాజ్, వీరు మహేందర్ , అవంచ సుధాకర్, అనిమిశెట్టి జయప్రకాష్ , సిహెచ్ రాములు, పి నాగేశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజా రామ్మోహన్ రెడ్డికి కొండంత అభిమానం

- కొండాపురంలో ఘనంగా జన్మదిన వేడుకలు
- కాంగ్రెస్ నాయకులు అశోక్, వంశీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్
- ఉచిత హెల్త్ క్యాంప్, అన్నదాన కార్యక్రమానికి స్పందన





**రాయపర్తి (జనంసాక్షి) :** పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల కుమారుడు, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి భర్త హనుమాండ్ల రాజా రామ్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అభిమానం వెల్లువెత్తింది. రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్, వంశీ కృష్ణ ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ, ఉచిత హెల్త్ క్యాంప్, అన్నదాన కార్యక్రమానికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే యశస్విని రాజ రామ్మోహన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు.



తొర్రూరు పట్టణంలోని గాంధీ హాస్పిటల్ వారి సహకారంతో కొండాపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్ కి హాజరైన సందర్భంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరీక్షించిన డా. రాజేందర్ రెడ్డి, ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి వారికి కావాల్సిన మందులను అందించారు.

చెన్నకేశవ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పండితుల వేద ఆశీర్వచనం పొందారు. గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. పార్టీ నాయకులు, స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాజా రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహా పంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మాదారపు అశోక్, పెండ్యాల వంశీ కృష్ణతో పాటు గ్రామ కార్యకర్తలందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, రాయపర్తి మండల మాజీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, గ్రామ పెద్దలు లక్ష్మీ కాంతారావు, చకిలేల సంపత్, రామన్న, శ్రీనివాస్, కొండాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి రాదారపు రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మధుకర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోల రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీ, యువ నాయకులు నూనె సుమన్, కోల అరవింద్, కనుకుంట్ల మురళీ, కోల వెంకటేష్, జీ నరేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## రేజింతల్ కులకర్ణి దంపతుల సేవా నిరతి



**న్యాల్‌కల్, జనవరి 27, (జనంసాక్షి) :** మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన కులకర్ణి దంపతులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభ్యున్నతికి ఉమా-నర్సింగరావు కులకర్ణి దంపతులు తనవంతుగా రూ:11000 వేల విలువచేసే మైక్ సెట్ ను అందజేశారు. పాఠశాల అభ్యున్నతికి తమవంతుగా ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తామని కులకర్ణి దంపతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుర్నాథ్, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్, జయసింగ్, కృష్ణ, సరిత, శ్వేతలతో పాటు గ్రామ ప్రముఖులు శ్రీనివాస్ రెడ్డి, బసయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం

ప్రారంభించిన తహసిల్దార్, మండల ప్రత్యేకాధికారి



**న్యాల్‌కల్, జనవరి 27 (జనంసాక్షి) :** ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన" కార్యక్రమాన్ని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ఈ నెల 21 నుండి 24 వరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా.. మండల కేంద్రమైన న్యాల్ కల్ గ్రామాన్ని ప్రత్యేకంగా ఎంపిక చేసి అర్హులైన పలువురి లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందజేశారు. న్యాల్ కల్ లోని రైతు వేదిక భవనంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన పలువురు లబ్ధిదారులకు తహసిల్దార్ భూపాల్, మండల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డి, ఎంపీడీఓ రాజశేఖర్, సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సహకార సంఘాల చైర్మన్లు సిద్ధిలింగయ్య స్వామి, జగనాథ్ రెడ్డి, తదితరులు అనుమతి పత్రాలను అందజేశారు. ఈ మేరకు న్యాల్ కల్ గ్రామంలో 3600 ఎకరాలకు గాను 1207 గురి రైతులకు రైతు భరోసా, 24 గురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 92 గురికి కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డులో పేర్ల నమోదు. 150 గురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, గ్రామసభలో పలువురి లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందజేసినట్లు తహసిల్దార్ భూపాల్, మండల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో ఉపతహిల్లర్ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, గిరీష్ రావు జోషి, గౌసోద్దీన్, స్వామి దాస్, అడివప్ప, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీరుస్తున్న పూలపల్లి

సొంత నిధులతో ఐదు బోర్లు వేయించిన రాజేందర్ రెడ్డి • స్థానికుల హర్షం.. సేవల పట్ల ఆశీర్వాదం



**రాజేంద్రనగర్, జనవరి27 (జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ గ్రామస్తులకు స్థానిక మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. అడిగినదే ఆలస్యం అన్నట్టు రారాజుల ప్రజల సమస్యలతో పాటు తన సొంత నిధులతో ఇప్పటివరకు 5 నూతన బోర్లు వేయించి స్థానికుల కష్టాలు తీరుస్తున్నారు. ప్రతి బస్తీ, కాలనీలలో ప్రజా సమస్యలను తెలుసుకొని ఇప్పటివరకు హైదర్‌షాకోట్ ప్రైమరీ స్కూల్ శాంతినగర్ కాలనీలో, హైదర్‌షాకోట్ అంబేద్కర్ భవన్, హైదర్‌షాకోట్ మెథడిస్ట్ చర్చిలో నూతన బోర్లు వేయించారు. నీటి సమస్యల్లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని ప్రజలు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షించి ఆశీర్వదిస్తున్నారు. సోమవారం నూతనంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హైదర్‌షాకోట్ గ్రామం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతన బోరు తన సొంత నిధులతో వేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. సోమవారం హాలో ప్రాంగణంలో 450 అడుగులలో నీరు రావడం, దీనివలన దేవాలయానికి వేసవికాలంలో గ్రామ ప్రజలకు నీటి





# ప్రోటోకాల్ ఉల్లంఘన

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు



**సిద్దిపేట బ్యూరో జనవరి 27 (జనంసాక్షి) :** జనవరి 26న ప్రజాపాలనలో భాగంగా అధికారిక కార్యక్రమం లో ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని కాంగ్రెస్ నేతలు పాల్గొనడం ప్రోటో కాల్ ఉల్లంగన అని బి ఆర్ ఎస్ నేతలు అన్నారు.. ప్రోటో కాల్ ఉల్లంగన పై బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుల బృందం గుండు భూపేష్, జాప శ్రీకాంత్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిన్న ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన లో భాగంగా నంగునూర్ మండలం లోని నాగరాజు పల్లి గ్రామం లో జరిగిన అధికారిక పథకాల ప్రారంభోత్సవం లో మండల ప్రత్యేక అధికారి డి పి వో మరియు ఎమ్మార్వో ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, ఇతర మండల నాయకలను వేదిక మీదకు పిలిచి సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను ఇప్పించడం ప్రోటో కాల్ ఉల్లంగన అని అన్నారు. ఎలా అధికారులు వారిని పిలిచి ఇప్పిస్తారని ప్రశ్నించారు. కొంతమంది అధికారులు అధికార పార్టీ నాయకుల ప్రోత్సహించడం పై తీవ్రంగా ఖండించారు.గతం లోనే ఇలాంటి వి జరిగాయాని దృష్టి లో పెట్టుకొని ఇలాంటి వి పునరావృతం కాకుండా తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి విభాగం నాయకులు రమేష్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో జనవరి 27 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**తూప్రాన్ జనవరి 27 (జనం సాక్షి ) :** కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కోనాయిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మన్నే కళ్యాణ్ తెలిపారు మనోహరాబాద్ మండలం కొనా యపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయల నూతన సిసి రోడ్ ని గ్రామ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి సహకారంతో గ్రామంలో నూతన సిసి రోడ్ ని ప్రారంభానికి భూమి పూజ చేయడం జరిగిందిఅలాగే గ్రామానికి చెందిన రావటుకో ల్ రామచందర్ ఆరోగ్య స్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్నకళ్యాణ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో 60 వేల సీఎం రిలీఫ్ ఫండు చెక్కును రామ్ చందర్ భార్య రేణుక కు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం సతీష్ గౌడ్, బక్క సుధాకర్ యాదగిరి, భానుచందర్, విశాల్, మన్నే శ్రీనివాస్, మన్నే నరేష్, తూమ్ మురళి, తూమ్ నరేష్, దుర్గం పవన్ గౌడ్, దుర్గం ప్రేమ్, గురుప్రసాద్, ఆనంద్, శేఖర్ చెట్టి నర్సింలు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కొండాపూర్ జనవరి 27 (జనం సాక్షి ) :** తొగర్ పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు సంద గళ్ళ ప్రకాష్, గుడ్డి సుధాకర్, లబ్ధిదారులకు రూ. 51వేల చెక్కులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్స చేయించుకున్న వారి వైద్యం ఖర్చుల కోసం అర్హులైన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, పార్టీ జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాండురంగం, మాజీ సర్పంచ్ రుక్మొద్దీన్, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంబాబు, మాజీ సర్పంచ్ అరవింద్ రెడ్డి, తొగర్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి, కొత్త కాపు శ్రీధర్ రెడ్డి,సుభానంద్ రెడ్డి, మాజీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ మాజీ సర్పంచ్ రామచందర్ రాములు పిఏసిఎస్ చైర్మన్ రాజు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**చేర్యాల, జనవరి 27 (జనంసాక్షి) :** అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి సంచారంతో సంచారం ఆందోళన చెందుతున్న కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంలో పోలీస్ కమిషనర్ అదేశాలమేరకు చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చేర్యాల పట్టణం పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ కెమెరాలు తనిఖీలు నిర్వహించారు. అట్టి వ్యక్తిని గుర్తించారు. కొండపాక మండలం ఎత్తినారసం గ్రామానికి చెందిన యామ చందు చేర్యాల పట్టణం నరసాయపల్లి రోడ్ లో ఉన్న ఎల్లమ్మ టెంపుల్ లో దొంగతనం చేశాడు. నిందితున్ని పట్టుకొని విచారించగా ఏదైనా దొంగతనం చేద్దామని కాలనీలో తిరిగినట్లు తెలిపారు. నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్ కు పంపించినట్లు చేర్యాల ఎస్ఐ నిరేష్ తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ.. చేర్యాల పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలెవరు ఆందోళన చెందవద్దన్నారు. ఎవరైనా రాత్రి సమయాలలో అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 అడుగు కాల్ చేసి తెలపాలని సూచించారు. బ్లు కోల్ట్స్ పెట్రో కార్స్ మరింత ముమ్మరం చేసినట్లు తెలిపారు.

# మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్




**చేర్యాల, జనవరి 27 (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీకి సంబంధించిన పాలకవర్గం జనవరి 26తో పదవి కాలం ముగియడంతో సోమవారం నుండి స్పెషల్ ఆఫీసర్ పాలనలో భాగంగా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను చేర్యాల మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు చేర్యాల మున్సిపాల్ స్పెషల్ ఆఫీసర్ గా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. వారిని చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్ నాగేంద్ర, మున్సిపల్ అధికారులు ప్రభాకర్, కృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేసి స్వాగతం పలికారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**చిన్న శంకరంపేట్ జనవరి 27జనంసాక్షి :** మండలం పరిధిలోని మిర్జాపల్లి గ్రామంలో తేదీ 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాడి గళ్ళ శంకర్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు కర్రీ విజయ్ ఉపాధ్యక్షులు సంగని లక్ష్మణ్ నీలం సుధాకర్ ప్రధాన కార్యదర్శి శివ గారి మహేష్ గారిని ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎస్పి మెదక్ జిల్లా అధ్యక్షులు ఉషాగల మురళి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం 2004లో సుప్రీంకోర్టు కొంతమంది మాల సోదరులు కేసు పెడితే తిరిగి కేసు గెలిపించుకోవడం కోసం 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు ఎస్సీ ఏబిసిడి రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చు తీర్పు వెలువడిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుగా స్పందించి మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఫిబ్రవరి 7న 1000 గొంతులు లక్ష డప్పులు మాదిగల మందే గుండెచప్పుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హుస్సేన్సల్ మురళి మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంగని సంజీవులు పెద్దలు సత్తయ్య యాదగిరి యాదగిరి బాలయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ హిందూ దేవాలయాలను అబుదబిలో నిర్మించడం గర్వకారణం



**తూప్రాన్ జనవరి 27( జనం సాక్షి) :** భారతదేశ హిందూ సంప్రదాయాలను ప్రపంచంలోని నలుమూలల దేశాలు పాటించడం దేవాలయాలను నిర్మించడం దేశ గర్వకారణమని రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు కల్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. తాను మరియు సహచర బృందం బొచ సన్యాసి, అక్షర పురుషోత్తం, స్వామి నారాయణ సంత, అయిన తన మిత్ర బృందంతో కలిసి బిఏపీఎస్ అబుదాభి దుబాయ్ లోని హిందూ మందిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ హిందూ సాంప్రదాయాన్ని ప్రపంచంలోని నలుమూలల దేశాలు పాటించడం గొప్ప విషయం అని దుబాయ్ లో నిర్మించిన మహా దేవాలయాలు, కట్టడాలు ఎంతో అద్భుతమని పాల రాతితో దేవాలయాలను నిర్మించడం గొప్ప విశేషమని భారతదేశ హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలు ఆచరించడం పట్ల వారు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు భాషాభోయిన చంద్ర శేఖర్ ముదిరాజ్, కాసం రంజిత్ రెడ్డి, గంధం లక్ష్మణ్, సతీష్ ఆకుతోట, తూరుపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసేందుకు ఝరాసంగం నుండి పాదయాత్ర

## పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావ్

## ఉత్తుత్తి కాంగ్రెస్ పథకాలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు



**ఝరాసంగం,జనవరి 27(జనం సాక్షి) :** ఝరాసంగం మండలంలోని మేదపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ నేతృత్వంలో యువకులు,అభిమానులు ఝరాసంగం నుండి మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్ రావును కలిసేందుకు చేపట్టిన పాదయాత్రను సోమవారం ఇక్కడ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. ముందుగా అందరూ కలిసి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పరమేశ్వర్ పాటిల్ తోపాటు పాదయాత్రకు తరలివెళ్తున్న యువకులకు ఎమ్మెల్యేతో పాటు,ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ శివకుమార్,ఝరాసంగం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశంలు కలిసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభిమా నంతో కేసీఆర్ ను కలిసేందుకు ఇక్కడి నుండి ఎర్రవల్లి వరకు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. సంగమేశ్వర స్వామి ఆశీర్వాదంతో పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆయన ఆశించారు. ప్రజా,రైతు సంక్షేమం కోసం,రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేపట్టిన పథకాలను ప్రజలు ఎప్పుడు మర్చిపోలేరని ఆయన కొనియాడారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామని చెప్తున్నా సంక్షేమ పథకాలు ఉత్తుత్తివేనని,అర్హులందరికీ ఇస్తామని చెప్పి మండలంలో ఒక్క గ్రామం మాత్రమే ఎంపిక చేయటం ఏమిటని ఆయన అన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల పథకాలు పేపర్లకే పరిమితమయ్యే పరిస్థితి కనిపిస్తుందని దీనిపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు వెన్నంటి ఉండి వారి సమస్యలపై పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మేదపల్లి మాజీ సర్పంచ్ సంగమేశ్వర్,పలువురు బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఎలక్ట్రీషన్ దినోత్సవం



**హుస్నాబాద్, జనవరి 27(జనంసాక్షి)** హుస్నాబాద్ పట్టణంలో జాతీయ ఎలక్ట్రీషన్స్ డే పురస్కరించుకొని మంగళవారం హుస్నాబాద్ ఎలక్ట్రీషియన్ల ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో యూనియన్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్టింగ్ తో పాటు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హాజరై మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమయంలోనైన విద్యుత్ అంతరాయం కలిగిన గ్రామీణ, మండలాల్లో పని చేస్తున్న ఎలక్ట్రీషియన్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పని చేస్తున్నారని వారి సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ గౌరవ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సంఘం అధ్యక్షులు దప్పు రాజలింగం, ఉపాధ్యక్షులు సంపత్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సావుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోతి శ్రీనివాస్, కోశాధికారి ఎండి. బాబా, సలహాదారులు సంఘ అంజనేయులు, ప్రచార కార్యదర్శి తుమ్మ రాజేష్, కార్యవర్గ సభ్యులు దప్పు సంపత్, తాడూరి లక్ష్మణ్, గుడిపెల్లి రాజు, ఎండి. షాబీర్, బొల్లి రంజిత్, గుడిపెల్లి అక్షయ్, ఎండి. యూసుఫ్, జక్కుల శ్రీనివాస్, కూరెల్ల లక్ష్మణాచారి, విజ్జగిరి శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాదేవి పాటిల్ మృతికి మాజీ చైర్మన్ వై.నరోత్తం సంతాపం



**న్యాల్ కల్, జనవరి 27, (జనం సాక్షి) :** మండలంలోని మరియంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదేవి పాటిల్ (84) ఇటీవల మృతి చెందడం పట్ల సోమవారం టిఎస్ఎస్ సిసి డిసి మాజీ చైర్మన్ వై.నరోత్తం కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వర్గీయ మాదేవి పాటిల్ కుమారుడు, విపక్ష పార్టీ సీనియర్ నాయకుడు బసవరాజ్ పటేల్, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. పరామర్శించిన వారిలో వై.తరుణ్, మాజీ ఉపసర్పంచ్ బాల్ రాజ్, హల్లి బస్వరాజ్, చంగల్ జైపాల్, భూమయ్య, దిలీప్, తదితరులు ఉన్నారు.

# బీరప్ప స్వామికి కమనీయంగా కళ్యాణోత్సవం

## మల్గిలో గ్రామ దేవతలు, దర్గా, చర్చిలో ప్రత్యేక పూజలు





**న్యాల్ కల్, జనవరి 27, (జనం సాక్షి) :** తెలంగాణ, కర్ణాటక సరిహద్దు, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మండలంలోని మల్గి గ్రామంలో గ్రామ దేవతల జాతరోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈనెల 25న ప్రారంభమైన వేడుకలో భాగంగా ఆదివారం శ్రీ బీరప్ప స్వామికి కళ్యాణోత్సవం, సోమవారం గ్రామ దేవతలు, దర్గాలు, చర్చిలో స్థానిక భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థన చేశారు. బీరప్ప స్వామికి కళ్యాణోత్సవ కార్యక్రమం కనువిందుగా, కమనీయంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలి, దేవాలయాల సమూహం నుండి గ్రామ శివారులోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయం వరకు బోనాలతో తరలి వెళ్లారు. డప్పు వాయిద్యాలు, ఆట,పాటలు, భజనలతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టు బోనాలతో ప్రదక్షణలు చేసి శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28న మరియమ్మ, ఉరడమ్మ దేవతలకు బోనాల ఊరేగింపు. 29న శ్రీ లింగమయ్య స్వామి, శ్రీ లక్ష్మీ మాతకు బోనాల ఊరేగింపు కార్యక్రమాలను చేపట్టనున్నారు. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ బీరప్ప స్వామి, గ్రామ దేవతలు, దర్గాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉత్సవ నిర్వాహక భక్తులు జట్గొండ మారుతి, శివానంద శ్రీపతి, సిద్ధారెడ్డి, భూమారెడ్డి, అజీముద్దీన్, ఇస్మాయిల్, షౌకత్, స్వామిదాస్, విట్టల్, రాజు, సంజీవరెడ్డి, భీమన్న, అర్జున్, ప్రతాపరెడ్డి, జైపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, దత్తు, మారుతి, కృష్ణ, మహేష్, నగేష్, సునీల్, రాకేష్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

# జార్జ్ క్రికెట్ ట్రోఫీ విజేత శంషాల్లాపూర్




**న్యాల్ కల్, జనవరి 27, (జనం సాక్షి) :** మండలంలోని శంషాల్లా పూర్ గ్రామంలో నిర్వహించిన "జార్జ్ మెమోరియల్ క్రికెట్ ట్రోఫీ" ఫైనల్ ట్రోఫీని శంషాల్లా పూర్ టీం విజేతగా నిలిచింది. అశ్విన్ పాటిల్ ఆధ్వర్యంలో ఈ నెల14న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఈ నెల 26న ముగిసాయి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడా కారులు, బీదర్ పట్టణం, తదితర గ్రామాలకు చెందిన 36 టీమ్ లు తలపడ్డాయి. ఆదివారం తిరిగిన తుది పోరులో శంషాల్లాపూర్ – బీదర్ పట్టణ సమీపంలోని అమలాపూర్ గ్రామ క్రీడా కారులు హోరాహోరీగా తలపడ్డారు. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఇరువురు క్రీడాకారులు విజయం కోసం తుది వరకు పోరాడారు. విజేతగా నిలిచిన శంషాల్లాపూర్ కు రూ:20000 నగదుతో పాటు ట్రోఫీని, రన్నరపుగా నిలిచిన అమలాపూర్ విజేతకు రూ:10000 నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జహీరాబాద్ గ్రామీణ సిఐ జక్కుల హనుమంతు, స్థానిక ఎస్సై చెల్లా రాజశేఖర్, శివాజీ పాటిల్ లు నగదు, ట్రోఫీలను అందజేశారు. ఇరువురు క్రీడాకారులకు సీఐ, ఎస్ఐలు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు అశ్విన్ పాటిల్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి



**సదాశివపేట జనవరి (జనం సాక్షి) :** యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సిద్ధాపూర్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవి ఆధ్వర్యంలో వారి సోదరుడు కీర్తిశేషులు గుండు శ్రీనివాస్ జ్ఞాపకార్థం నిర్వహించిన జి ఆర్ కె క్రికెట్ టోర్నమెంట్లో ఫైనల్ పోటీలో ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన జట్టుకు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, వార్డు సభ్యులు ఆనంద్, కొత్త రమేష్ ,చాకలి శ్రీనివాస్, మధుసూదన్, యువకులు పాల్గొన్నారు.

# పాఠశాల భవన ప్రారంభోత్సవంలో ఎంపీ



**జిన్నారం జనవరి 27(జనంసాక్షి) :** జిన్నారం మండలం ఐ.డి.ఏ కాజిపల్లి గ్రామంలోని పారిశ్రామిక వాడలోని కేం-టెక్ పరిశ్రమ యాజమాన్యం రూ 1.90 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనం రూ 35 లక్షల తో అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ప్రారంభించారు. అంతకుముందు పటాన్ చెరువు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఎం పీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపీ మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా విద్యార్థులను అన్ని రంగాలు తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. కాజిపల్లి లోని ప్రతి తల్లిదండ్రులు వారి బిడ్డలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారాని, విద్యార్థులకు మెరుగైన విద్యా లభిస్తుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సత్యనారాయణ, జిన్నారం బిజెపి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, మాజీ పంచాయతీ సభ్యులు,పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు యువకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## ఆకునూర్ ప్రాథమిక పాఠశాలలో బహుమతుల బహుకరణ

**చేర్యాల, జనవరి 27 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ఆకునూర్ ప్రాథమిక పాఠశాలలో గత కొన్ని రోజులుగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేసిన విజేతలకు ఇన్చార్జి హెచ్‌ఎం శ్యాంసుందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శాశ్వత దాతఐన నాగమల్ల కృష్ణమూర్తి-సాయి కుమార్ ఆటల పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచిన విద్యార్థులకు 170 బహుమతులు ప్రదానం చేయగా, రిటైర్డ్ ఉపాధ్యాయులు నారాయణ పద్యాల పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న 30మందికి పరీక్ష ప్యాడ్ లు, పెద్ద బాల శిక్ష, వివిధ రకాల బుక్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఏపీసీ చైర్పర్సన్ తోళ్ల రాజేశ్వరి, ఉపాధ్యాయులు రధాబాయ్, ప్రేమ్ కుమార్, రాజయ్య, సమ్మయ్య, నరేష్, సరోజిని దేవి, భవాని పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగను పద్మశ్రీ వరించడం ఆనందకరం



**సిద్దిపేట టౌన్ జనవరి 27 (జనం సాక్షి)** ప్రజా వ్యవహారాల విభాగంలో పద్మశ్రీ అవార్డుకు మంద కృష్ణ మాదిగ ఎంపికైన సందర్భంగా సోమవారం నాడు ఎమ్మార్ పి ఎస్ రాష్ట్ర నాయకులు బొందని రాజమల్లు మాదిగ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు అనంతరం నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 1994 లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారని మాదిగ సామాజికవర్గం మరియు ఉపకులాలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని కోరుతూ షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించారన్నారు వై ఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం అమలులో క్రియాశీలకంగా మారారని అలాగే గుండె సమస్యలున్న చిన్నపిల్లల నుండి పదిహేను సంవత్సరాల వయస్సు వారికీ ఉచితంగా గుండె ఆపరేషన్ ప్రభుత్వమే చేయాలని అప్పటి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు , దేశవ్యాప్తంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ యొక్క ముఖంగా ఉద్భవించాడని కొనియాడారు ఈ కార్యక్రమం లో ఎర్రోళ్ల బాబు మాదిగ,నర్సింలు మాదిగ, కళ్యాణ్ మాదిగ, పరమేశ్ మాదిగ, రామాంజనేయులు మాదిగ,శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## దాత ఉపేందర్ కు ఘన సన్మానం



**పాపన్నపేట,జనవరి 27(జనంసాక్షి):** పాపన్నపేట సిపిఎస్ పాఠశాలకు వివిధ సామాగ్రి సహాయం చేసిన శాస్త్రవేత్త మన్నే ఉపేందర్ కు గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపేందర్ వందన దంపతులకు శాలువాతో సత్కరించి,వారు చేసిన సేవలను కొనియాడారు.ఈసందర్భంగా జయవర్ధన్,వెంకట లక్ష్మి,దుర్గాగౌడ్, మోహన్ రాజ్,సుభాష్ గౌడ్,రాజేష్ తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదలపై హర్షం



**నంగునూరు (జనంసాక్షి) :** నంగునూరు మండల కేంద్రంలో రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేసిన కాంగ్రెస్ గవర్నమెంట్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేస్తూ సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసి కార్యదర్శి దేవలపల్లి యాదగిరి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారుఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణికి 55 ఫిర్యాదులు



గద్వాల నడిగడ్డ, జనవరి 27 జనం సాక్షి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మశ్రీతో మంద కృష్ణకు సముచిత గౌరవం



**కృష్ణ, జనవరి 27 (జనం సాక్షి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంస్థను స్థాపించి, ప్రజా ఉద్యమానికి ఒక దిక్సూచిగా ఏ సామాజిక సమస్య అయినా, న్యాయం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం సుదీర్ఘకాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించి సముచిత గౌరవం కల్పించిందని నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గోనిపాటి కళ్యాణ్ మాదిగ హర్ష వ్యక్తంచేశారు, అనంతరం మాట్లాడుతూ మందకృష్ణ మాది 30 ఏళ్ల సుదీర్ఘమైన అనుగారిన వర్గాల, అభివృద్ధి కోసం, సుదీర్ఘకాలం అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరమని అన్నారు, అందరికి తెలిసిన మందకృష్ణ మాదిగ తన ఎజెండా అయినా వర్గీకరణ అనే అంశాన్ని అనేకసార్లు పక్కన పెట్టడానికి వృద్ధుల, వికలాంగుల, పింఛన్ల పెంపు కోసం చేసిన పోరాటం గుండె జబ్బు పిల్లలకు ప్రభుత్వమే వైద్యం చేయాలని డిమాండ్ చేశాడని అన్నారు. పోరాటానికి దక్కిన అరుదైన గౌరవమని కొనియాడారు. సభలు దండోరా నిర్వహించి మిగతా కులాలతోనూ హక్కుల సంఘాలతోనూ కలిసి నడవడం ద్వారా వర్గీకరణ అనే ప్రజాస్వామిక అంశానికి మద్దతు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్, జిల్లా నియోజకవర్గం, మండల, అందరి తరపున,కృతజ్ఞతలు తెలిపారు.



## బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల దాడి తగదు

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు

**చేర్యాల, జనవరి 27 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం చేర్యాల పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. జనగామ మండలంలోని ఎర్రకుంట తండాలో జరిగిన సభకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీ చార్జి చేయడమే కాకుండా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేయడమేనని, ఇలాంటి సంఘటనలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బీరెడ్డి ఇన్నారెడ్డి, పట్టణ కార్యదర్శి బూరగొని తిరుపతి గౌడ్, నాయకులు యాట యాదగిరి, ఆవు శర్ల కిషోర్ యట భిక్షపతి, ఇప్పకాయల భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మొబైల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులుగా మహమ్మద్ సలావుద్దీన్



**సంగారెడ్డి, జనవరి 27, ( జనం సాక్షి) :** పట్టణానికి చెందిన సుమారు 120 మొబైల్ షాప్ నిర్వాహకులు కలసి సంగారెడ్డి మొబైల్ షాప్ అసోసియేషన్ అనే పేరిట అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్, ఉపాధ్యక్షులు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రహమత్, అడ్వైజర్ రవీందర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు అజ్మత్, ఆఫీస్ ,యూనుస్ లను ఎన్నుకున్నారు.



## కలెక్టర్‌కు మత్స్య సహకార సంఘం వినతి

**పెబ్బేరు జనవరి 27 (జనం సాక్షి) :** గ్రామంలోని చెరువులు కుంటలకు హద్దులు ఏర్పాటు చేయాలని సూగూరు మత్స్యకార సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలోని చెరువుల కుంటలు హద్దులు ఏర్పాటు చేసి కబ్జాకు గురికాకుండా చూడాలని గ్రామ మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్ ముదిరాజు సంఘం అధ్యక్షులు గొడుగు వెంకటయ్య, ఉపాధ్యక్షులు, చుక్క బాలస్వామి కోరారు ,మాజీ అధ్యక్షులు గొడుగు బాలరాజు, చింతలయ్య, రంగన్న, రాముడు, చిన్న బాలయ్య,భిచ్చన్న, చాకలి జయ్యన్న,డి.భాస్కర్,డి.మద్దిలేటి, జి.మధుసూదన్, చిన్న బాబు. తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



**గద్వాల నడిగడ్డ, జనవరి 27 జనంసాక్షి :** పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర, జిల్లా శాఖల ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ పెన్షన్స్ స్కీం బదులుగా తీసుకొచ్చిన ఏకీకృత పెన్షన్స్ స్కీంను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ సామాజిక , ఆర్థిక భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని సోమవారం స్థానిక తహసిల్దార్ కి గద్వాల మండల శాఖ పక్షాన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా పిఆర్టియు టిఎస్ మాజీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి,గద్వాల మండల శాఖ అధ్యక్షులు ఈదన్న ,ప్రధాన కార్యదర్శి బి. కృష్ణ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం

**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో జనవరి 27( జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు.జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్స వాల సందర్భంగా "జె.ఎస్.రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విడుదల చేశారు. ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు ,జాతీయ రహదారి నందు గల హొటల్లు, వివిధ దుకాణ సముదాయాల యందు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నందు ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై .సురేందర్, నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు నేస్తం, వీడియో కాన్ఫరెన్స్

**మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్**



**కృష్ణ, జనవరి 27 (జనం సాక్షి)** కృష్ణ మండల పరిధిలోని ముడుమాల్ గ్రామంలో ఈ నెల 28న మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం మాట్లాడుతూ రైతులు, అపరాల- సాగు సూచనలు, యాసంగిలో కూరగాయలు సాగు ఎలా చేయాలో తగు సూచనలు..? వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకోవచ్చు అని అందుకు మండలంలోని రైతులందరూ, ముడుమల్ గ్రామ రైతు వేదికలో పాల్గొనాలని కోరారు.

# విద్యార్థికి మృతికి కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి



**వనపర్తి క్రైమ్ జనవరి 27 (జనంసాక్షి) :** గోపాల్పేట మండల కేంద్రంలో ఎస్సీ హాస్టల్ నందు ఏదుట్ల గ్రామానికి చెందిన భరత్ అనే విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్ ను సస్పెండ్ చేసి తక్షణమే అరెస్టు చేయాలని. డిమాండ్ చేస్తూ ఎంసిఎచ్ హాస్పిటల్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ పిడిఎస్యు పిడిఎస్యు టిఆర్ఎస్వి యువజన సంఘం డివైఎఫ్ఐ మహిళా సంఘం ఐద్వా కెవిపిఎస్ ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యార్థి మృతి కి కారణమైన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని బాధ్యత కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులు పర్యవేక్షించాలని పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి సంఘటనలు పునరావతం అవుతున్నాయని వారు విమర్శించారు. ఆర్డీవో సంఘటన స్థలానికి వచ్చి హామీ మేరకు రాస్తారోకో ను విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోపాలకృష్ణ.రమేష్.గణేష్. పవన్. ఆది. చంద్రశేఖర్ భగత్. మహేష్ కవిత రేణుక. బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వెళ్లిన మహిళ అదృశ్యం



**వీపనగండ్ల, జనవరి 28(జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన కుందేళ్ళ రమేష్ భార్య ఆకులమోని సువర్ణ (24)న ఆరోగ్యం బాగాలేదని ఇంట్లో భర్తకు చెప్పి పెంట్లవెల్లి ఆసుపత్రికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజుల నుండి ఇంటికి తిరిగి రాకపోవడంతో తన భార్య ఆచూకీ కోసం వీపనగండ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాణి మాట్లాడుతూ... మూడు రోజుల నుండి కనిపించకుండా పోయిన ఆకులమోని సువర్ణ ఆచూకీ తెలిస్తే వీపనగండ్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. అదృశ్యమైన మహిళ భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. సువర్ణ ఆచూకీ తెలిస్తే ఎవరైనా వీపనగండ్ల పోలీస్ స్టేషన్ చరవాణి సంఖ్య కు 8712670617 సమాచారం ఇవ్వాలని అన్నారు. స్థానిక ఎస్సై కే.రాణి తెలిపారు.

# మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి బ్యూరో జనవరి 27 (జనంసాక్షి) :** జిల్లాలోని ఐదు పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26 ఆదివారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల చైర్మన్ లు, కౌన్సిలర్ ల పదవీకాలం పూర్తి కావడం తో సోమవారం నుండి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఈ క్రమంలోనే వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సోమవారం వనపర్తి పురపాలక కార్యాలయంలో అదనపు కలెక్టర్ బాధ్యలు చేపట్టారు.

# క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని క్రీడలు క్రీడలు జీవితంలో భాగం కావాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన పాల్గొని తను ప్రకటించిన 11,111 రూపాయల నగదు బహుమతిని విజేతలకు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల శరీర దృఢత్వానికి ఉపయోగపడే ఆటలను యువకులు విద్యా ర్థులు ఉప యోగించుకో వాలని అన్నారు.అంతేకాకుండా క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు అభిస్తాయని అన్నారు.అందుకు గాను చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ పెద్దలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి

**అచ్చంపేట జనవరి 27 (జనంసాక్షి ) :** పెద్ద తండా గ్రామ పంచాయతీకి చెందినకాంగ్రెస్ నాయకుడు కేతావత్ శ్రీను కరెంట్ షాక్‌తో సోమవారం వ్యవసాయ పొలంలో రైతు మృతి చెందాడు.వేరుశనగతో పాటు, వరి పంట సాగు చేస్తున్నాడని, రోజు మాదిరిగానే సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్ళగా బోరు మోటారు నడవకపోవడంతో మోటర్లు మరమ్మత్తులు చేసేందుకు ట్రాన్స్ఫార్మర్ ఎల్‌సి ఇవ్వాలని విద్యుత్ శాఖ లైన్ మెన్‌కు ఫోన్ చేసి కోరగా.. నాకు కాదు అడగాలిసినది ఏఈని అడిగి అనుమతి తీసుకో అని సమాధానం చెప్పాడు. పంట పొలం ఎండిపోతుందని ట్రాన్స్ఫార్మర్ ఏబి స్విచ్ ఆఫ్ చేద్దామని తువ్వాలతో రాడును ఆపుచేసే క్రమంలోనే చనిపోయారని గ్రామస్తులు తెలిపారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి.ఐ ,ఎస్ ఐ లకు సూచించారు.భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు, చట్టాన్ని ఉల్లంఘించరాదని, అలాగే పోలీస్ స్టేషన్లకు, ప్రధాన కార్యాలయాలకు వెళ్లేవారు మధ్యవర్తులను తీసుకువెళ్లరాదని, బాధితులు మాత్రమే ధైర్యంగా వెళ్లి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ తెలిపారు. పోలీసులు ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని, పెండింగ్ ఉంటే అందుకు సంబంధించి సమాచారాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# నేడు బ్రహ్మోత్సవాలకు హాజరుకానున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**ఉర్కొండ జనవరి 27 ( జనం సాక్షి ) :** మండలంలోని ఊర్కొండపేటలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవలలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు పాల్గొననున్నారు. అభయోడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అనంతరం జరిగే రథోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనలని కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మగొని వెంకటయ్య గౌడ్, పాలకమండలి చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# 29న శ్రీ పురందరదాసుల ఆరాధన మహోత్సవాలు



**మల్దకల్ జనవరి 27(జనంసాక్షి)** గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 29న ప్రముఖ కర్ణాటక వాగ్గేయకారుడు, నారదాంశ్యులైన శ్రీ పురందరదాసుల ఆరాధన మహోత్సవాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు తెలిపారు.పురందరదాసుల వారి ఆరాధన,పంచామృతం, రథోత్సవం, ప్రవచనాలు, సంగీత విభావరి, తీర్థ ప్రసాద వితరణ జరుగుతాయని ఆయన తెలిపారు. పురందరవితల అనే బిరుదాంకితంతో శ్రీమహావిష్ణువుకు 40,000 సంకీర్తనలు రచించారు.ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీశేష దాసుల సన్నిధానంలో శ్రీ పురందరదాసుల ఆరాధన మహోత్సవం ఈనెల 29న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.